

సౌదామిని

అది ఒక భయంకర కాళ రాత్రి. ఆ అర్ధరాత్రి పన్నెండు గంటల వేళ ప్రకృతి అంతా చీకటి ఒడిలో సేద తీరుతోంది.

అది నవంబరు నెల కావటంతో ఆ అర్ధరాత్రి సమయంలో ఎముకలు కొరికే చలి పరిసరాలు అంతట వ్యాపించి ఉంది.

అదే సమయంలో స్మశానంలో అడుగు పెట్టాడు దేవేంద్ర. అప్పటి వరకు గోలగా అరుస్తున్న నక్కలు, కీచురాళ్ళు అతను స్మశానంలో అడుగు పెట్టగానే ఒక్కసారిగా అరవటం మానేసి నోరు మూసుకున్నాయి.

ఒక్క నిముషం ఆగి చుట్టూ చూశాడు దేవేంద్ర.

స్మశానం అంతా నిశబ్దంగా ఉంది. ఒకసారి నెమ్మదిగా కుడి భుజం మీద బరువు ఎడమ భుజం మీదికి మార్చుకున్నాడు. దూరంగా శవం కాలుతున్న వాసనతో పాటు దాని తాలూకు మంట కూడా కనిపిస్తోంది.

మళ్ళీ ముందుకి అడుగు వేశాడు దేవేంద్ర.

'దూరంగా కాలుతున్న శవం దగ్గరకు చేరుకుని ఆ చితి మంట ఆరక ముందే తన పని పూర్తి చేసుకోవాలి' అన్న నిశ్చయం అతనిది.

వడివడిగా అడుగులు వేసి మంటని సమీపించేసరికి చితిలో కాలుతున్న శవం తాలూకు కపాలం "ఫట్"మని పెద్ద శబ్దం చేస్తూ ప్రేలింది. ఆ విసురుకి ఒక నిప్పు రవ్వ ఎగిరి దేవేంద్ర కాలు మీద పడింది. బాధని పళ్ళ బిగువనే భరించి కాలు విదిలించి, భుజం మీద బరువు క్రిందకు దింపాడు.

చకచకా గొయ్యి తవ్వటం మొదలు పెట్టి సరిగ్గా అరగంటలో తన పని పూర్తి చేసుకుని, పార, గునపం అక్కడే పడేసి అలసటగా వెనక్కు తిరిగాడు.

అప్పుడే వెలుగుతున్న చితిమంట ఎవరో ఆర్పినట్టుగా 'టప్'మని ఆరిపోయింది. స్మశానం అంతా కన్ను పొడుచుకున్నా కనిపించనంత కటిక చీకటి.

సరిగ్గా పదడుగులు వేసి ఒక బ్రహ్మాండమయిన ఊడల మర్రి వృక్షం క్రిందకు వచ్చాడు దేవేంద్ర.

అనుకోకుండానే ఎందుకో వెనక్కి తిరిగి ఆరిన చితి వైపు చూచాడు. మంట ఆరిపోయినా చితిలో నిప్పులు ఇంకా ఎర్రగా మెరుస్తున్నాయి.

కర్‌ఛీఫ్ తీసి అంత చలిలోను ముఖానికి పట్టిన చమట అలసటగా తుడుచుకుని రెండడుగులు ముందుకు

దేవరకొండ వెంకటలక్ష్మి

వేశాడు. చెట్ల మీద గుడ్లగూబ భీకరంగా అరవటం మొదలుపెట్టింది.

దేవేంద్ర మూడో అడుగు ఆగిపోయింది. సరిగ్గా అప్పుడే పడింది అతని భుజం మీద అతి బరువైన మంచు హస్తం ఒకటి.

ఉలిక్కిపడ్డాడు దేవేంద్ర. అప్పటి వరకు మౌనంగా ఉన్న నక్కలు, కీచురాళ్ళు మరల ఒక్కసారిగా గోలగా అరవటం మొదలుపెట్టాయి.

దేవేంద్ర ఒళ్ళు జలదరించింది. ఓరగా వెనక్కి చూసి "కెవ్వ్"న అరిచాడు. వెనక ఉన్న ఆకారం కిచ కిచా నవ్వింది. అది నవ్వినప్పుడు నోట్లో పళ్ళు కిర్రు కిర్రుమన్నాయి.

సందేహంలేదు. ఆ ఆకారం తన భార్య సౌదామినియే. ఆమెను పాతి పెట్టి ఇంకా పది నిముషాలు కూడా కాలేదు. ఆమె ఒంటి మీద తను కప్పిన మట్టి ఇంకా అక్కడక్కడ తడి తడిగా అంటుకుని ఉంది. ఆమె కళ్ళు చింత నిప్పుల్లా మెరుస్తున్నాయి. ఆమె నోట్లోంచి రెండు కోరలు బయటకు తొంగి చూస్తున్నాయి. తను పూడ్చిన గొయ్యి ఇప్పుడు ఖాళీగా ఉంది.

దేవేంద్ర భుజం మీద చెయ్యి నెమ్మదిగా అతని కంఠం వరకు పాకి కంఠం ముడి మీద బలంగా బిగుసుకుంటోంది. గోళ్ళు బలంగా గొంతులో దిగబడుతున్నాయి.

పళ్ళ బిగువున బాధ భరిస్తున్న దేవేంద్ర చివరిసారిగా హృదయవిదారకంగా ఆర్తనాదం వేశాడు.

"దేవేంద్రా...! దేవేంద్రా...! ఏమిటిరా... అలా అరుస్తున్నావు! ఏమయిందిరా... నీకు!" మిత్రుడు దినేష్ తట్టి లేపటంతో గాబరాగా లేచాడు దేవేంద్ర.

లేస్తూనే భయం భయంగా చుట్టూ చూశాడు. తను చూసింది కల అని నిర్ధారణ అయ్యాక కాస్త స్థిమితపడ్డాడు.

"ఒరేయ్! ఏమయిందిరా అసలు నీకు! ఎందుకలా భయపడుతున్నావ్!" మళ్ళీ అడిగాడుదినేష్.

"దినేష్! నా గాథ ఎలా చెప్పనురా! ఇప్పటికి మూడు వారాల నుండి అనుభవిస్తున్నాను చిత్రవధ. మెలకువగా ఉంటే ఒక బాధ. నిద్ర పోదామంటే భయంకరమయిన పీడ కలల బాధ. ఈ భయంకర పరిస్థితి తట్టుకోలేకే నిన్ను రమ్మని టెలిగ్రాం ఇచ్చాను". దేవేంద్ర చెప్పుతుండగానే గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టింది.

దేవేంద్ర నిలువెల్లా కంపించి పోయాడు.

దూరం నుండి దగ్గరవుతున్నట్టు కాలి మువ్వల చప్పుడు స్పష్టంగా వినిపిస్తోంది. ఆ చప్పుడు దేవేంద్ర బెడ్ రూమ్ బయటి వరకు వచ్చి ఆగిపోయింది. దినేష్ కూడా ఆ చప్పుడు విన్నాడు.

తలుపు మీద చిన్నగా, అతి చిన్నగా ముని వేళ్ళతో 'టక్ టక్'మని శబ్దం.

దినేష్ లేచాడు. ఎవరో వచ్చారు తలుపు తియ్యటానికని.

"ఆగు... దినేష్. ఎక్కడికి?" కంపిస్తున్న స్వరంతో అడిగాడు దేవేంద్ర.

"ఎవరో తలుపు తడుతున్నారు కదా! తలుపు తియ్యటానికి".

"ఒద్దు. ఆ పని మాత్రం చెయ్యకు. ఇది రోజూ జరిగే విషయమే. తలుపు తీశావంటే రక్తం కక్కుకుని చస్తావ్!" అరచినట్టుగా చెప్పాడు దేవేంద్ర.

మువ్వల చప్పుడు కిటికీ దగ్గరకు వచ్చింది. దినేష్ అటు చూశాడు. మేలి ముసుగులో ఒక నీడ కీ నీడలోకి తప్పుకుంది. కిలకిలమని నవ్వు, ఆ వెనకే కిర్రు కిర్రుమని పళ్ళు కొరికిన చప్పుడు.

దేవేంద్ర తల ఒంచుకుని కూర్చున్నాడు. అతని శరీరం సన్నగా ఒణుకుతోంది.

"ప్రియా! నీకు తోడుగా నీ మిత్రుణ్ణి రప్పించుకున్నావు. పాపం! అతనికీ నీతో పాటే చావుకి ముహూర్తం నిర్ణయించాను. నేను రేపు రాను. రేపు ఒక్క రోజు విశ్రాంతిగా ఉండు" అన్న మాటలు. ఆ వెనకే కిలకిల నవ్వు, కిచకిచ

ఈ వారం
దెయ్యం కథ

శబ్దం

దినేష్ మళ్ళీ తలుపుల వైపు కదలబోయాడు. దేవేంద్ర చప్పున అతని చెయ్యి పట్టుకుని ఆపాడు.

"దినేష్! నేను బ్రతికి ఉండటం నీకు ఇష్టం లేదా!" పూడుకు పోతున్న గొంతుతో అడిగాడు.

"దేవేంద్రా! ఏమిటిరా.... ఇదంతా! అసలు చెపుతావా! చెప్పవా!" కోపంగా అడిగాడు దినేష్. దేవేంద్ర దీర్ఘంగా నిట్టూర్చాడు.

"ఆమె ఎక్కడ్రా!" మళ్లీ అడిగాడు దినేష్.

"ఆమె నా భార్య సౌదామిని, ఒణుకుతున్న స్వరంతో చెప్పాడు దేవేంద్ర. దేవేంద్ర చెప్పింది వింటే అతనికి పిచ్చి ఎక్కిందేమో అనిపించింది దినేష్‌కి.

"ఏమిటిరా! నీకు మతి కాని చలించలేదు కదా! నీ భార్య చనిపోయిందని నెల రోజుల క్రితం నాకు ఉత్తరం వ్రాసావు కదురా!"

"అవును. ఇప్పుడు మాత్రం ఆమె బ్రతికి ఉందని నేను చెప్పటం లేదు కదా! సరిగ్గా నెల రోజుల క్రితం నా చేతులతో నేనే ఆమెను పాతిపెట్టాను. అప్పుడే మొదలయ్యాయి నా జీవితానికి చివరి ఘడియలు." దేవేంద్ర మాటలు నూతిలో నుండి వచ్చినట్టుగా వచ్చాయి.

దినేష్ జాలిగా చూశాడు దేవేంద్రని.

"దేవేంద్రా! ఏం జరిగిందో చెప్పరా! కొండంత బాధ పిడికెడు గుండెల్లో ఇముడ్చుకుని నువ్వు బాధపడుతుంటే నాకు చాలా బాధగా ఉంది. చెప్పు. నీ కష్టాన్నీ, బాధనీ నేను కూడా పంచుకుంటాను". దినేష్ జాలిగా అలా అడుగుతుంటే కళ్లల్లో నీళ్లు తిరిగాయి దేవేంద్రకి.

'చెపుతానురా.... దినేష్! కాని నేను చెప్పేది వినే ముందు నువ్వు నాకో మాట ఇవ్వాలి".

"ఏమిటిరా అది?"

"ఒరేయ్ దినేష్! నేను రెండు రోజులలో

సౌదామిని

చనిపోవటం ఎలాగు ఖాయం. కాని నా దురదృష్టం నిన్ను కూడా కబళించకూడదు. నేను ఎలా చనిపోయినా నా ప్రాణమిత్రుడి ఒడిలో చనిపోదామన్న ఆశతో నిన్ను రప్పించుకున్నాను. కాని ఇందాక సౌదామిని నిన్ను కూడా చంపుతానని చెప్పి వెళ్లింది. ఆ మాటే నేను భరించలేకుండా ఉన్నాను. కనుక రేపు తెల్లవారుతూనే నువ్వు వెళ్లిపో". నిస్సహాయంగా దేవేంద్ర అలా అంటుంటే దినేష్ విస్తుపోయాడు.

"యూ షటప్! నాన్‌సెన్స్‌గా మాట్లాడకు! నేను మూఢ నమ్మకాల్ని నమ్మేవాడిని కానని నీకు తెలియదా! చావో, బ్రతుకో నాకు ఇక్కడే తేలిపోవాలి. నువ్వు వెళ్లమన్నా వెళ్లేది లేదు దీని అంతు చూసే వరకు". మొండిగా అన్నాడు దినేష్.

దేవేంద్ర మాట్లాడలేదు. "అసలు జరిగిందేమిటో చెప్పు". మళ్లీ దినేషే అడిగాడు. దేవేంద్ర ఒకసారి దీర్ఘంగా నిట్టూర్చి చెప్పటం మొదలుపెట్టాడు.

★ ★ ★ ★ ★

"సౌదామినికి నాకు పెళ్లయిం తరువాత ఆమె కుటుంబ విషయాలు ఒక్కొక్కటే నాకు తెలిసాయి.

నేను పేదవాడినైనా సౌదామిని ఏరికోరి నన్ను పెళ్లి చేసుకుంది. సౌదామినికి ఒక అన్నయ్య ఉన్నాడట. అంటే సౌదామిని తండ్రికి పెద్ద భార్య కొడుకు. పేరు నాగరాజు. అతడు ఎన్నో వ్యసనాలకు లోనయ్యి ఆస్తి నాశనం చేస్తుంటే సౌదామిని తండ్రి ఆస్తి అంతటిని సౌదామినికి, ఆమెకు కాబోయే భర్తకి చెందేలా వీలునామా రాసి పెట్టాడట.

మా పెళ్లయ్యాక ఒక ఏడాది వరకు ఆయన బ్రతికి ఉన్నాడు. ఆయన చనిపోయే రోజున వీలునామా సంగతి అందరి సమక్షంలో మాకు చెప్పి చనిపోయాడు.

తరువాత రోజు నాగరాజుకి మాకు చాలా గొడవయ్యింది. తరువాత ఏడాది వరకు నాగరాజు మాకు కనిపించ లేదు. ఒక రోజు ఉన్నట్టుండి నాగరాజు మా ఇంటికి ఊడిపడ్డాడు.

అన్నాచెల్లెళ్లు సాయంత్రం వరకు ఏం మాట్లాడుకున్నారో తెలియదు. నాగరాజు వెళ్లిపోయిన తరువాత సౌదామిని నాతో చాలా ముభావంగా ఉంది.

ఆ రాత్రి నేను అర్ధ రాత్రి వరకు కూర్చుని కథ రాసుకుంటున్నాను. సౌదామిని అలిగి పడుకుంది, ఆమెను సముదాయించి అసలు విషయం అడిగి తెలుసుకుందామని రాస్తున్న పేపర్లు ప్రక్కన పడేసి బెడ్ రూమ్ సమీపించాను.

తలుపులు ఓరగా వేసి ఉన్నాయి. లోపల లైటు వేసి లేదు. తలుపు నెమ్మదిగా తీసి లైటు వేశాను. అంతే కొయ్యబారి పోయి చూస్తూ ఉండిపోయాను.

సీలింగు ఫ్యానుకి వ్రేలాడుతోంది సౌదామిని.

ప్రక్కన డ్రస్సింగు టేబులు మీద ఒక కాగితం మడతలు పెట్టి ఉంది. ఒణుకుతున్న చేతులతో ఆ కాగితం విప్పి చదివాను.

ఇంకేముంది? తన చావుకి కారణం నేనేనని, తనకు న్యాయం చేకూర్చమని వ్రాసింది సౌదామిని. ఉత్తరం చదివాక ఏం చెయ్యాలో తోచలేదు. వెంటనే ఆ కాగితం ఉండలా చుట్టి నమిలి మింగేశాను.

ఒకసారి తల ఎత్తి సౌదామినిని చూశాను. నా ఒళ్లు జలదరించింది. ఆమె

విజయ షోరూమ్
జె.డి.హాస్పటల్ రోడ్, గవర్నరుపేట, విజయవాడ-2, ఫోన్: 77142.
వివాహాది శుభకార్యములకు వలయు అన్నిరకముల ఫ్యాన్సీ వస్త్రములకు వెంకటగిరి వగైరా అసలు వెండిజరీ చీరెలకు దయచేయండి.

జ్యోతిష్యము
మీ సమస్యల పరిష్కారమునకు స్వదేశ, విదేశీయ శాస్త్రములతో 30 సం.ల అనుభవమున్న ఈ కేంద్రము నకు ఒక రూపాయి పోస్టల్ స్టాంపు పంపి వివరములు పొందండి.
ఎస్.ఆర్. మోహనరావు, B. Sc.(Ag.)
డైరెక్టర్, భవిష్యత్ నిర్ణయకేంద్రము, సీతారాంపురము, 33-14-12/F
విజయవాడ-520 004.

నాలుక జానెడు పొడవున బయటకు వ్రేలాడుతోంది. కళ్ళు భయంకరంగా బయటకు పొడుచుకు వచ్చాయి. నోటిలో నుండి కారుతున్న రక్తం ఒక్కొక్క చుక్కే గచ్చు మీద పడుతోంది. అలా ఆమెను చూస్తూ ఎంత సేపు ఉన్నానో నాకే తెలియదు.

ఎక్కడో తొలి కోడి కూసేసరికి ఉలిక్కిపడ్డాను. తెల్లవారితే ఏం జరుగుతుందో తలచుకొనేసరికి తల తిరిగినంత పనయ్యింది. వెంటనే ఒక నిర్ణయానికి వచ్చాను.

సౌదామినిని క్రిందకు దింపి, భుజం మీద వేసుకుని మా పెరటిలోకి తీసుకుపోయి అక్కడ పాతి పెట్టి వచ్చి ఒక నిద్ర మాత్ర వేసుకుని పడుకున్నాను. కాని నిద్ర పట్టలేదు. అప్పటికప్పుడు సూట్‌కేస్ సర్దుకుని మా బంధువుల ఇంటికి వెళ్ళిపోయాను. సరిగ్గా వారం రోజులు ఉండి వచ్చాను. వస్తూనే ఒకసారి పెరటిలోకి వెళ్ళి చూసి వద్దామని వెళ్ళి చూస్తే ఇంకేముంది?

నేను పూడ్చిన గొయ్యి ఖాళీగా ఉంది. అందులో సౌదామిని శవం లేదు. నా గుండె గుభేలుమంది.

ఆ రాత్రి మతి చెదరి నిద్ర పట్టక మంచం మీద అటు ఇటు దొర్లుతున్నాను.

గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టింది. అప్పుడు వినిపించింది సౌదామిని నవ్వు సరిగ్గా ఈ కిటికీ దగ్గరే. నేను ఉలిక్కిపడ్డాను.

'అవును. అది సౌదామిని నవ్వే'. అనుకుంటూ నేను అటు చూశాను. కిటికీ దగ్గర మేలి ముసుగులో సౌదామిని. నా కళ్ళను నేనే నమ్మలేక పోయాను. చనిపోయినప్పుడు సౌదామిని ఏ చీరతో ఉందో అదే చీరలో ఉంది అప్పుడూను.

తననే తదేకంగా చూస్తున్న నన్ను "ప్రియా!" అని నోరారా పిలిచింది. సౌదామిని బ్రతికి ఉన్న రోజులలో కూడా అలాగే పిలిచేది. ఇంకా అనుమానంగా చూస్తున్న నాకు తన మేలి ముసుగు తీసి చూపించింది.

అంతే. ఒక్కసారిగా ఎవరో కొరడాతో వీపు మీద చరిచినట్టుగా అదిరిపడ్డాను.

జితేంద్ర డ్యాన్స్

డ్యాన్స్ ఏవిధంగా చెయ్యాలో నేర్చుకుంటున్నాడట జితేంద్ర. 'తాండవ్' అనే చిత్రానికిగాను జితేంద్ర ఈ ప్రాక్టీసు మొదలెట్టాడు. ఈ చిత్రంలో జయప్రద హీరోయిన్‌గా నటిస్తోంది. ఇద్దరూ కలసి డ్యాన్సు చెయ్యాలి కాబోలు. జయప్రదకు డ్యాన్స్‌లో అనుభవం వున్నప్పటికీ పరీక్షలో నెగ్గాల్సిందేగా! మరి జయప్రదతో జితేంద్ర ఏ విధంగా డ్యాన్సుచేస్తాడో చూసి తీరాల్సిందే!

కళ్ళు పొడుచుకువచ్చి, నాలుక జానెడు వ్రేలాడుతు ఉంది. ముక్కు ఉండవలసిన స్థానంలో ఎముకలు కనిపిస్తున్నాయి. ముఖం మీద చాలా భాగం చదపురుగులు తినేసిన కారణంగా చర్మం లేక వికృతంగా కనిపిస్తోంది.

సౌదామిని నవ్వింది. ఆమె నవ్వితే కోరలు భయంకరంగా కనబడుతున్నాయి. సౌదామిని మాట్లాడుతోంది.

"ప్రియా! నన్ను పాతి పెట్టి వెళ్ళిపోయావు. ఆరు రోజులు నీ కోసం ఎదురు చూశాను. కాని నువ్వు రాలేదని గోతిలోంచి నేనే లేచి వచ్చేశాను. ప్రియా! నువ్వు కూడా నా దగ్గరకు వచ్చెయ్యి. నిన్ను కూడా నాతో తీసుకు పోవటానికే నేను మళ్ళీ లేచి వచ్చాను" అని చెప్పింది. ఆమె మాట్లాడుతుంటే నోట్లో పళ్ళు కిర్రు కిర్రు మన్నాయి. నా ఒళ్ళంతా ముచ్చెమటలు పోశాయి. భయంతో నా ఒళ్ళు జలదరించింది. ఏదో మైకం ఆవరించినట్టయ్యి అలాగే మంచం మీద వెనక్కి పడిపోయాను.

మరునాడు సరిగ్గా అదే సమయానికి అదే చోట ప్రత్యక్షమయ్యింది సౌదామిని.

ఈ సారి ఆమె కళ్ళు అగ్నిగోళాల్లా మెరుస్తున్నాయి. నన్ను చూసి భయంకరంగా నవ్వింది. కోపంతో బుసలు కొట్టింది.

"మిష్టర్ దేవేంద్ర! నిన్ను నమ్మి నీతో ఏడడుగులు నడిచినందుకు నాకు ఇంత ద్రోహం చేస్తావా! చూడు. సరిగ్గా మూడు వారాలు తిరక్కుండా నిన్ను అతి ఘోరంగా చంపుతాను. నీ రక్తం తనివితీరా తాగుతాను" అని ఆమె మాయమయ్యింది. నాకు ఇక ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు.

తెల్లవారుతూనే ఇక ఈ ప్రాంతంలో ఉండకూడదనుకుంటు ప్రయాణానికి సిద్ధమవుతున్నాను. ఉన్నట్టుండి వీధి తలుపు 'భళ్ళు'న తెరచుకుంది. అదిరిపడి అటు చూశాను. ఎవ్వరు కనిపించలేదు. ఒక కాగితం ఉండలా చుట్టి గుమ్మంలో పడి ఉంది. భయం భయంగా ఆ కాగితం అందుకున్నాను. అందులో ఇలా ఉంది.

"మిష్టర్ దేవేంద్రా! నన్ను తప్పించుకు పోవాలని చూస్తే ఈ ఊరి పొలిమేర దాటకుండానే నువ్వు నెత్తురు క్రక్కుకుని చస్తావ్. కావాలంటే నువ్వు పడుకునే మంచం క్రిందకు చూసుకో. తల పెట్టుకునేవైపు ఎముకలు కనిపిస్తాయి. అవి నీ గదిలోకి ఎలా వచ్చాయి అని ఆలోచించకు. అవి నా మహిమ అనుకో.

నువ్వు నాకు బలి కాబోయేరోజు రాత్రికి నీ మంచంకింద పుర్రె కనిపిస్తుంది.

అది కనిపించిన గంటకి నువ్వు చస్తావన్నమాట. గుర్తు ఉంచుకో'' అని వ్రాసి ఉంది. నాకు నిజంగా ఏడుపు వచ్చింది. ఏం చెయ్యాలో తోచలేదు.

నా మనస్సుకి ఎక్కడో ఏర్పడింది బలహీనత. ఆ బలహీనతే నన్ను పిరికివాడిని చేసింది.

ఇంకో విషయం. సౌదామిని ఈ మూడు వారాలుగా రోజూ నా కిటికీ దగ్గరకు వచ్చి తలుపు తియ్యమని గోల చేసేది. అంటే ఆమె తలుపులు మూసిఉండగా లోపలికి రాలేదన్న విషయం నాకు అర్థమయ్యింది. అందుకే తలుపులు మూసుకునే కూర్చునేవాడిని. రోజులు దగ్గరపడేకొద్దీ నాలో ధైర్యం సన్నగిల్లింది.

ఈ సమస్యని నేను ఒక్కడినే ఎదుర్కొంటానన్న నమ్మకం నాకు కలగలేదు. అందుకే నిన్ను రప్పించుకున్నాను.

సౌదామిని పెట్టిన గడువు ఇంకో రెండు రోజులలో పూర్తవుతుంది, దేవేంద్ర చెప్పింది వింటూ దీర్ఘాలోచనలో మునిగిపోయాడు దినేష్.

''చనిపోయిన మనిషి నిజంగా దయ్యమవుతుందా! ఇది ఎంతవరకు నిజం! అన్న మీ మాంస ఇప్పుడు అనవసరం. రెండు రోజులలో మృత్యువు దేవేంద్రుని కబళించటానికి పొంచి ఉన్నమాట నిజం. ఆ మృత్యువుతో తను పోరాడాలి.

సౌదామిని

అంత ధైర్యవంతుడు, మొండివాడు అయిన దేవేంద్ర పరిస్థితులకు లొంగిపోయి బెంగతో, భయంతో చిక్కి శల్యమయి పోయాడంటే ఈ మూడు వారాలుగా అతడు ఎంత మానసిక సంఘర్షణకి గురి అయ్యాడో అర్థమవుతోంది.

ఈ విషయంలో రేపటినుండే తను రంగంలోకి దిగాలి. సౌదామిని అంతు చూడాలి. ఈ ప్రయత్నంలో తన ప్రాణం పోయినా ఫరవాలేదు'' ఇలా ఒక నిర్ణయానికి వచ్చాక నిశ్చింతగా నిద్రపోయాడు దినేష్.

ఆ మరునాడు సౌదామిని రాని రోజు కనుక దేవేంద్ర హాయిగా గడిపాడు. మూడోనాడు సాయంత్రం వరకు బాగానే జరిగింది. ఆ రోజే సౌదామిని పెట్టిన గడువుకి ఆఖరురోజు.

రాత్రి పది గంటలకి దినేష్ బయటికి వెళ్లాడు. అప్పటివరకు మంచం క్రింద చూడని దేవేంద్ర ఎందుకో మంచం క్రిందకి తొంగిచూశాడు. అతని గుండె ఆగినంత పనయ్యింది. తన తల దగ్గర రెండు మనిషి పుర్రెలు కనిపించాయి. అవి ఉన్నంత మేరకు రక్తం గడ్డ కట్టి ఉంది.

అవి ఎప్పుడు అక్కడ పెట్టబడ్డాయో దేవేంద్ర ఆలోచించటంలేదు. అప్పుడే పదకొండు గంటలు కొట్టింది గోడ గడియారం. దేవేంద్ర నిలువునా కంపించిపోయాడు. దినేష్ వెళ్లాక తను పది నిమిషాలేగా కళ్ళు మూసుకున్నాడు. ఈలోగా ఎవరు లోపలికి వచ్చారు! ఇంకో గంటలో మిత్రుడితోపాటు తను దారుణంగా చంపబడటం ఖాయం.' ఇలా ఆలోచిస్తూ ఉండగానే దినేష్ వచ్చాడు.

ఒణుకుతున్న చేతులతో మంచం క్రిందకి చూపించాడు దేవేంద్ర. దినేష్ మనిషి పుర్రెలు చూసి గంభీరంగా ఉండిపోయాడు.

గోడ గడియారం అరగంట కొట్టింది. దినేష్ లేచాడు. దేవేంద్ర ఉన్న గదికి రెండు వైపుల ద్వారాలున్నాయి. ఒకవైపు ద్వారం తలుపులు మూసి లోపల గడియ వేశాడు. దేవేంద్రని పడుకోమని అతనికి ఇన్‌స్ట్రక్షన్ చేశాడు. దేవేంద్ర కళ్ళు మూసుకున్నాక రెండవ వైపు తలుపులు మూసి బయట గొళ్ళెంపెట్టి తాళం వేశాడు.

మృత్యువు ఇప్పుడు దేవేంద్రని ఎలా కబళించగలదో చూడాలి. 'డియర్ ఫ్రెండ్! నీ ప్రాణానికి నా ప్రాణం అడ్డు'' మనస్సులో అనుకుంటు చీకటిలో కలసిపోయాడు దినేష్.

గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టేసరికి కిటికీ దగ్గర నిలబడిఉంది సౌదామిని.

''ప్రియా! ప్రియా!'' అంటు తన



హలో డాక్టర్ నేనేం చెయ్యాలి?

డా. కొత్త రవీంద్రబాబు

ఎన్.ఎస్.బి. నెల్లూరు.

ప్ర: పై వరసలో 32 కింద వరుసలో రెండు దంతాలు పొడవుగా వున్నాయి.

జ: సహజంగానే కోరపళ్లు మిగిలిన వాటికన్నా పొడవుగా వుంటాయి. ఏ పంటినైనా అరగదీసి లేదా కొంత భాగం తీసి పైన క్లిప్ పెట్టే వీలుంది. దంత వైద్యులను సంప్రదించండి.

వి. సీతిష్, మాచవరం.

ప్ర: శాడిజం పోవాలి.

జ: శాడిజం అందరిలోనూవుంటుంది. ఇతరులను హింసించేవారు కొందరు తమను తాము హింసించుకుంటూ తద్వారా ఇతరులను బాధించేవారు కొందరు.

హద్దుమీరిన శాడిజం వలన ఇతరులు బాధపడ్తారు. శాడిజం ఎక్కువ పాళ్లున్న రచనలు త్వరలో పాఠకామోదం పొందటం సహజం! సినిమాలూ అంతే!

అయితే శాడిజం ప్రభావం తాటాకు మంటలా భగ్గున కాలి ఆరిపోతుంది!

మనిషి రక్తం రుచి చూచిన పులిలా శాడిస్ట్ నిరంతరం యితరులను బాధించాలని చూస్తాడు. వచ్చిన చిక్కేమిటంటే శాడిస్ట్‌ను ప్రోత్సహించే వాళ్లెక్కువ, నిగ్రహించేవాళ్లు తక్కువ.

పక్క మనిషిని బజారులో పడేసి బాదుతుంటే అందరూ నిలబడి చూస్తుంటారు- కొందరే అడ్డువస్తారు.

ఇతరులకు గాని తనకుగాని హానికల్గించేదైనా నీచప్రవృత్తే!

ఉదాత్తభావాలను మనసులో నింపుకుని ఇతరులకు సాయపడడంలో ఆనందం పొందండి.

తీరికలేని వ్యాపకాలలో నిమగ్నులయి మనసుకు 'శరీరానికి అలుపు తెప్పించుకుంటుంటే శాడిజం నుండి బయటప[డే] వీలుంటుందేమో?

పాశవిక ప్రవృత్తి రేకెత్తించే నవల[లకు] సినిమాలకు దూరంగా వుండండి. ఉదా[త్త] భావనలు పెంపొందించే కవితలు చదవండి మనుష్యులకు దూరంగా ప్రకృతి సౌం[ద]ర్యాన్ని ఆస్వాదిస్తూ కాలం గడపటాని[కి] ప్రయత్నించండి.

మంగతాయారు, పెనుగొండ.

ప్ర: అజీర్తి, జిగటనొప్పి సన్నగా ఉంటాను. మావారికి రతిసుఖం యివ్వ[లే]లేను.

జ: మెట్రోక్విన్ బిళ్లలు రోజుకు మూడు చొప్పున వారం రోజులు వాడండి. పాంజినార్మ్ బిళ్లలు రోజు మూడు చొప్పున అయిదారు నెలలు వాడండి. డెప్సోడయాజ్ బిళ్ల రాత్రి పడుకోబోయే ముందు నెలరోజుల పాటు వాడండి.

రతి విషయంలో డిఫీటిస్ట్‌లాగా నెగెటివ్‌గా ఆలోచించక సంతోషంగా ఉత్సాహంగా వుండి మీ వారిని ప్రోత్సహించండి.

జైలోకెయిన్ ఆయింట్‌మెంట్ రతి సమయానికి ముందు యోనిలోపల బయట రాసుకుంటే నొప్పి వుండకపోవచ్చు! భర్తను సుఖపెట్టాలన్న కోర్కె వుందన్నారు. ఆ కోర్కెను మీ మనసులోని భయాలను పోగొట్టే ఆయుధంలా వాడుకోండి.

o

మెదడు పై కమాండ్‌చేసే పిలుపు వినిపించేసరికి దినేష్ ఇచ్చిన మత్తు ఇన్జక్షన్ దేవేంద్ర మెదడుమీద పని చెయ్యడం మానేసింది.

ఒక్కసారిగా కళ్లు తెరిచాడు దేవేంద్ర. చురుగ్గాలేచి నిలబడ్డాడు.

"కుడి వైపు తలుపులు తెరు" సౌదామిని కంఠం కమాండ్ చేస్తోంది. దేవేంద్ర రెండడుగులు వేశాడు.

సరిగ్గా అదే సమయంలో కిటికీ దగ్గర "కెవ్" మన్న అరుపు. అది సౌదామిని కంఠం కాదు. ఒక మగ గొంతు.

సౌదామిని గొంతు వినిపించకపోయేసరికి దేవేంద్ర వేసే మూడో అడుగు బంధం వేసినట్టు ఆగిపోయింది. అప్పుడు పని చేసింది మత్తుమందు దేవేంద్ర మెదడుమీద. వెంటనే ప్రక్కకు నేలమీద జారిపోయాడు.

* * * * *

"హల్లో... దినేష్' కూర్చో... కూర్చో! ఇదేనా రావటం. ట్రైన్ లేటయ్యిందా ఏమిటి ఈవేళప్పుడు వచ్చావు!"

"అవును. ఎలా ఉంది నీ ఆరోగ్యం?" చలాకీగా ఉన్న దేవేంద్రని చూసి నవ్వుకుంటూ అడిగాడు దినేష్.

"సో... ఫైన్!" ఏడాదిక్రితం ఆ సంఘటనలు తలచుకుంటే ఇప్పటికీ ఒళ్ళు గగుర్పొడుస్తుంది. నిజంగా ఆస్తికోసం నాగరాజు అంత దారుణానికి పూనుకుంటాడని కలలో కూడా నేను ఊహించలేదు.

చనిపోయిన సౌదామినియే బ్రతికి వచ్చిందా అన్నట్టు ఆ మిమిక్రీ ఆర్టిస్టు భలే యాక్షన్ చేశాడు సుమా! నేను నిజంగానే నమ్మేశాను.

అతనికి డబ్బు ఆశ చూపి సౌదామినిలా వేషం వేయించి ఆమెలా మాట్లాడించి నన్ను భలే భయపెట్టాడు నాగరాజు.

సౌదామినికి ఒక ఫోటో చూపించి, ఆ ఫోటోలో నాతో పాటు ఇంకెవరో అమ్మాయి ఉండేలా సృష్టించి దానికి చిలవలు పలవలువేసి కథలల్లి సౌదామినికి చెప్పి, ఆమె తండ్రికి కూడా నేనే విషం పెట్టి చంపానని చెప్పి, ఆమె బాధగా ఏమరుపాటుగా ఉండటంచూసి ఆమెను గొంతు నులిమి హత్యచేసి, ఆ హత్యను ఆత్మహత్యగా పరిగణించేలా చేసి తెర వెనక్కి తప్పుకుని ఇంత నాటకం ఆడతాడని నేనెలా ఊహించగలను!

ఇవన్నీ తెలియని నేను భలే మోసపోయాను. ఆనాడు నువ్వు ఈ విషయాలన్నీ తెలుసుకుని నన్ను సమయానికి రక్షించి ఉండకపోతే ఈసరికి ఈ దేవేంద్ర చనిపోయి ఏడాది అయి ఉండేది. అలా చెపుతున్నప్పుడు దేవేంద్ర ముఖంలో చూచాయగా కనిపించే భయం చూసి చిన్నగా నవ్వుకున్నాడు దినేష్.

o